
# లోకం తీరు

— బి. విద్యాసాగర్



కోర్టు హాలు అంతా జనంతో నిండిఉంది. ఆ కాలనీ జనం అంతా ఆ హత్యాకేసు విచారణ చూడటానికి వచ్చారు. గంగయ్యా హత్య చేసినందుకు మరణ శిక్ష విధించారు. అతని భార్య, పిల్లలు ఒక మూల కోర్టు హాలులో కూర్చుని ఉన్నారు. వారికి శిక్ష గురించి తెలియచేయగానే ఏడ్చారు. గంగయ్యమాత్రం "నాకు ఇటువంటి పరిస్థితి వస్తే, మళ్ళీ ఒక హత్యచేసేవాడిని" అన్నట్లు చూస్తున్నాడు.

★ ★ ★

గంగయ్యా హత్య చేయగానే పారిపోలేదు. పోలీసు స్టేషన్‌కు వెళ్ళి, పోలీసుకు లొంగిపోయాడు. అతను ధనుంజయరావును హత్య చేశాడు. ధనుంజయరావు, పూర్ణచంద్రరావుకు ( నాయకుడు) స్నేహితుడు. గంగయ్యా మామూలుగా తన ప్రాణానికే ప్రమాదం ఏర్పడితే హత్యకు పూనుకునేవాడు కాదేమో! కానీ తన గౌరవానికి కళంకం కలిగింది! అందుకే ఈ హత్యకు పూనుకున్నాడు!

గంగయ్య హత్య చేసేముందు, పోలీసు స్టేషన్‌కి వెళ్ళి, పోలీస్ ఆఫీసర్ల సహాయం కోరాడు. కానీ పోలీస్ ఆఫీసర్లకు, గంగయ్యకు సహాయం చేయడానికి బుద్ధిపుట్ట లేదు. వాళ్ళు ధను ంజయరావుకు వ్యతిరేకంగా సహాయం చేస్తే తమకు ఈ పోలీస్ స్టేషన్‌నుంచి దూరపుస్టేషన్‌కు ట్రాన్స్‌ఫర్ చేయవచ్చునని భయపడ్డారు.

ధను ంజయరావు లోగడ ఎన్నికలలో నాయకులకు సహాయం చేశాడు. డబ్బు ఇచ్చి వోట్లు కొనుగోలు చేయడంలో పాల్గొన్నారు. గంగయ్యా ఒక కాంట్రాక్టర్! ఇళ్ళు కట్టడంలో సహాయం చేస్తూ ఉంటాడు. అతని భార్య, నలుగురు పిల్లలతో ఒక చిన్న ఇంట్లో ఉంటున్నాడు. అతనిని చూస్తే, కూలివాళ్ళకు గౌరవం. వాళ్ళ సమస్యలు పరిష్కరించడంలో గంగయ్యా సహాయం చేస్తూఉంటాడు.

★ ★ ★

ఒకరోజు ధనుంజయరావు, తన నౌకర్లతో గంగయ్యా ఇంటికి వచ్చారు. మామూలు కబుర్లు అయినాక "గంగయ్యా! నీకు తెలుసు అనుకుంటాను. మన పూర్ణచంద్రరావుగారు రాబోయే శాసనసభ ఎన్నికలలో పోటీచేస్తున్నారు అన్నాడు ధనుంజయరావు "తెలుసునండీ" అన్నాడు గంగయ్యా.

"మీరంతా ఆయనకు వోటు చేస్తారని భావిస్తున్నాను అయినా, మీకు జ్ఞాపకం చేయడానికి నేను వచ్చాను! అయనకు తప్పకుండా వోటు వేయండీ!" అన్నాడు.

"పూర్ణచంద్రరావుగారు లోగడ మాకు ఏమి సహాయం చేశాడు! ఆయన శాసనసభ్యుడుగా మాకు ఏమీ చేయలేదు. అందుకని ఈసారి మేము శంకరరావుగారికి ఓటు చేయాలని అనుకుంటున్నాము" అన్నాడు గంగయ్యా.

"శంకరరావు మన ఊరువాడు కాదు! మన కులంవాడు కూడా కాదు! ఆయన బ్రాహ్మణుడు. ఆయన మీకేమి సహాయం చేస్తాడు?" అన్నాడు ధనుంజయరావు. "ఆయన మనఊరువాడు, మా కులంవాడు కాకపోయినా ఫరవాలేదు! మాకు అందరికీ సహాయం చేస్తానని వాగ్దానం చేశాడు! అందుకని ఆయనకే మేము వోటు చేయడానికి నిర్ణయించుకున్నాము" అన్నాడు గంగయ్యా.

ధను ంజయరావుకు కోపం వచ్చింది. "మీరు రెండు రోజులలో మనస్సు మార్చుకోకపోతే, మీ గుడిసెల్లో ఉన్న కూలీవాళ్ళకు ఇళ్ళు లేకుండా పోతాయి. అవి కూల్చివేస్తాము! ఇన్నాళ్ళు పూర్ణచంద్రరావుగారు మిమ్మల్ని ఈ గుడిసెల్లో ఉండటానికి పర్మిషన్ ఇచ్చాడు. మీరంతా ఆయనకు రుణపడిఉన్నారు!" అన్నాడు ధనుంజయరావు బెదిరిస్తూ.

"కానీ శంకరరావు గారు చదువుకున్నవాడు. మాకు సహాయం చేస్తాడు"

★ ★ ★

రెండు రోజుల తర్వాత ధనుంజయరావు, రౌడీలను వెంట పెట్టుకుని వచ్చాడు. "మీరు అంతా పూర్ణచంద్రరావుగారికి వోటు చేస్తారా! లేదా! మీరు మనస్సుమార్చుకున్నారా, లేదా?" అన్నాడు."లేదు" అన్నాడు గంగయ్యా, ధనుంజయరావుకు ఏమీ భయపడకుండా.

రౌడీలు గంగయ్యాను పట్టుకున్నారు. ధనంజయరావు గంగయ్యాను కొట్టాడు. "మన కులంవాడు పూర్ణచంద్రరావు గారికి వోటు చేయండి మీరు మనస్సు మార్చుకోండీ!" అని కాసేపు కొట్టివెళ్ళారు.

మర్నాడు గంగయ్యా తన పనినుంచి ఇంటికి


వచ్చి చూస్తే, భార్యలేదు, పిల్లలు ఏడుస్తూ కూర్చున్నారు.

వాళ్ళను గంగయ్య చూసి" మీ అమ్మ ఎక్కడికి వెళ్ళింది? మీరు అన్నం తిన్నారా?" అని అడిగాడు.

"నిన్న వచ్చిన రౌడీలు కారులో వచ్చారు. వాళ్ళు అమ్మను బెదిరించి, కారులో తీసుకువెళ్ళారు. వాళ్ళను, నేను ఎదిరిస్తే, నా చేతి మీద గాయం చేశారు." అన్నాడు పెద్దకొడుకు తన గాయం చూపిస్తూ.

గంగయ్య ఆశ్చర్యపోయాడు. వెంటనే, పోలీస్‌స్టేషన్‌కు వెళ్ళాడు.

"ఆ ధను ంజయరావు గారి రౌడీలు మా ఇంటికి వచ్చి, నా భార్యను ఎత్తుకు పోయారు. ఆయనకు వ్యతిరేకంగా ఓటు చేస్తామని చెపితే, మామీద కసి తీర్చుకోవడానికి ఈపని చేశాడు. నా భార్య తిరిగి వచ్చేటట్లు చేయండి" అన్నాడు గంగయ్య.



"ధనుంజయరావుగారు ఎన్నికలలో చాలా 'బిజీ'గా ఉన్నాడు. అటువంటి ఆయన ఇటువంటి పనికి ఎందుకు పూనుకుంటాడు?" అన్నాడు పోలీసు ఆఫీసర్.

ఆ మాటలు నమ్మకుండా అప్పుడు గంగయ్య ఆ క్రిందటి రోజు జరిగిన "ఘటన చెప్పాడు" పూర్ణచంద్రరావు గారికి ఓటు చేయకపోతే, మా కూలివాళ్ళ గుడిసెలు నాశనం చేస్తానని బెదిరించాడు. అయినా మేము వినలేదు" అని చెప్పాడు గంగయ్య.

"అలాకాక, పూర్ణచంద్రరావుగారి నౌకర్లతో నీ భార్య లేచి పోయిందేమో! అందుకే కారులో వెళ్ళింది" అన్నాడు పోలీసు ఆఫీసర్.

గంగయ్య మనసుకు పరువుకు కళంకం ఏర్పడినట్లు భావించాడు. "నా భార్య వాళ్ళతో లేచిపోవడం ఏమిటి! వాళ్ళు బలవంతంగా తీసుకువెళ్ళారు" అన్నారు గంగయ్య ఆ మాటకు కోపంవచ్చి. "ఉండు, పూర్ణచంద్రరావు గారి ఇంటికి ఫోను చేస్తాను. వాళ్ళ ఇంట్లో ఉందేమో?" అని ఆఫీసర్ ఫోను చేశాడు. "పూర్ణచంద్రరావుగారు చెప్పాడు! నీ భార్య, ఆయనకు అనుకూలంగా, ఎన్నికలలో ఆడవాళ్ళ వోట్ల కోసం ప్రచారం చేయడానికి వెళ్ళింది" "అలాకాదు! నా భార్యను ధనుంజయరావుగారి నౌకర్లు కారులో ఎత్తుకు పోయారు?" అన్నాడు గంగయ్య.

"ప్రచారం కోసమే, ధనంజయరావుగారి నౌకర్లతో వెళ్ళింది. నువ్వు ఏమీ భయపడకు కాసేపటిలో నీభార్య ఇంటికి తిరిగి వస్తుంది."

"వాళ్ళు నా భార్యకు అపకారం చేస్తారని నాభయం" అన్నాడు గంగయ్య.

"ఏమి భయంలేదు! నీకు లోకం తీరు తెలియదు. పూర్ణచంద్రరావు గారికి ఓటు చేస్తే, మీ అందరికీ సహాయం చేస్తాడు" అన్నాడు పోలీసు ఆఫీసర్.

గంగయ్య గత్యంతరంలేక ఇంటికి వెళ్ళాడు. తన పిల్లలకు అన్నం పెట్టాడు. అప్పుడు అతనికి రెండు పద్ధతులు కనిపించాయి. తను తన కుటుంబానికి ఏర్పడిన కళంకంతో రాజీపడడమా (అంటే, ధనంజయరావు తన ఇంటికి భార్యను ఎత్తుకు పోయి, ఆమె శీలానికి కళంకం ఏర్పరిస్తే, సహించి ఊరుకోవడమో) లేక తాను ధనుంజయరావు మీద కసితీర్చుకోవడానికి. అతని ఇంటికి వెళ్ళడమో! ఈ రెండు మార్గాలలో రెండవదే ఉత్తమమైనదిగా గంగయ్య భావించాడు.

గంగయ్య పిల్లలను నిద్రపుచ్చి, ధనంజయరావు గారి ఇంటికి వెళ్ళాడు. అతనికి ఆ ఇంట్లో తన భార్య, ధనుంజయరావుని తిడుతూ వినిపించింది. గంగయ్య తన భార్య గొంతు గుర్తుపట్టాడు.

గంగయ్య కాలింగ్ బెల్ నొక్కాడు. కాసేపు మోగినా, ఎవరూ తలుపు తీయలేదు. తర్వాత, ధనుంజయరావు తన స్నేహితులు ఎవరయినా వచ్చి ఉంటారని భావించి తలుపు తీశాడు.

గంగయ్య, ఆలస్యం చేయకుండా మరేం ఆలోచించకుండా ధనుంజయరావును తన కత్తితో పొడిచాడు. గంగయ్య భార్య భయపడింది.

"నువ్వు ఇంటికి వెళ్ళు! పిల్లలు ఒక్కరూ ఇంట్లో పడుకుని ఉన్నారు. నేను పోలీస్ స్టేషన్‌కి వెళ్ళి ఈ హత్య గురించి తెలియజేస్తాను" అన్నాడు గంగయ్య. తాను చేసిన నేరానికి ఏమీ భయపడకుండా.

గంగయ్య, భార్య అతని కాళ్ళ మీద పడింది. ఆమెను ఓదార్చి ఇంటికి పంపించాడు.

గంగయ్య, పోలీస్ స్టేషన్‌కు వెళ్ళి, పోలీసు ఆఫీసర్‌ను పిలిచాడు. ఆయన కునికిపాట్లు పడుతూ" మీకు పనీ, పాట్లు లేవా" అన్నాడు.

ఇంతలో టెలిఫోన్ మోగింది. పూర్ణచంద్రరావు గారి దగ్గర నుంచి వచ్చింది "సార్! గంగయ్య మా ధను ంజయరావును అతను ఇంటికి వచ్చి హత్యచేశాడు. అతనిని వెంటనే పట్టుకోండి" అన్నాడు.

పోలీసులు ఆశ్చర్యపోయారు. గంగయ్య, పోలీస్ స్టేషన్‌కు రావడంతో, తమ పని తేలిక అయింది. అతనిని అరెస్టు చేశారు.

కోర్టులో కేసు విచారణ పూర్తి అయినాక గంగయ్యను జైలుకు తీసుకువెళ్ళారు. అది వెళ్తుంటే. ట్రాఫిక్ జామ్ అయింది "భారత మాతకు జై!" అన్న నినాదాలు వినిపించాయి.గంగయ్య పెదవులపై చిరునవ్వు కనిపించింది.

•



## శ్రీదేవి కథా?!

'మస్త్' చిత్రానికి ఎంతో ప్రచారం జరిగింది. త్వరలో విడుదల కానుంది కూడా. రామ్‌గోపాల్‌వర్మ... "కాలేజీ రోజుల నుంచి నేను శ్రీదేవి అభిమానిని. ఆమెను గురించి కలలు కనేవాణ్ని. ఆ తరువాత పరిశ్రమలో చేరి ఆమెను కలిశా. అప్పుడు 'శ్రీ' (దేవి) చిత్రాల్లో కనబడేదానికన్నా బయట ఎంత భిన్నంగా వుంటుందో తెలిసింది. ఆ పాయింటు ఆధారంగానే 'మస్త్' రూపుదిద్దుకుంది" అన్నారు. అంటే 'మస్త్' శ్రీదేవి కథా? మరి తన కథను సినిమాగా తీస్తే శ్రీ ఊరుకుంటుందా?



## బ్రూక్ షీల్డ్ కొత్త ఫీల్డ్

బ్లూ లాగూన్ సినిమాతో '80ల నాటి కుర్రకారుకి నిద్ర పట్టకుండా చేసిన బ్రూక్ షీల్డ్ నిరుపేద బాలల సంక్షేమం కోసం నిధులను పోగుచేసే పనిలో ప్రస్తుతం బిజీగా ఉన్నారు. ఇటీవల ఆమె ఈజిప్టు వెళ్లి అక్కడి కైరో బాలల్ని రెండు రోజుల పాటు ఇంటర్వ్యూ చేసి వారి బాధలను, గాథలను వారి చేతే చెప్పించుకుని రికార్డ్ చేసుకున్నారు. లండన్‌లోని 'ట్రిబ్యూట్' ప్రొడ్యూసర్లు ఆ థీమ్‌తో ఒక సినిమా తీసేందుకు ఇప్పటికే రెడీగా ఉండడంతో ఆ చిత్ర ప్రదర్శన ద్వారా 99 మిలియన్ డాలర్లను సముపార్జించి ఆ డబ్బుని బాలల సంక్షేమ కార్యక్రమాలకు ఉపయోగించాలన్నది బ్రూక్ ఆలోచన. "రెక్కలింకా అరకముందే వాటిని ముక్కలు చేసుకుని పొట్టనింపుకుంటున్న బాలల్ని చూసి మనమంతా సిగ్గుతో తలవంచుకోవాలి." అంటారు బ్రూక్ షీల్డ్స్.